భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం



**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా:** నెల్లికుదురు మండలలోని శ్రీ శివపార్వతి సహిత భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువలా నిర్వహించారు. ఆలయ అర్చకులు వెలుకూచి నాగయ్య శాస్త్రి వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి వారి పరిణయం వైభవోపేతంగా జరిగింది. కళ్యాణ దాతలుగా డా.రమేష్ సంజన దంపతులు వ్యవహరించారు. అంతక మునుపు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాధి కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకొని శివనమ స్మరణలో తరించిపోయారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కూరపాటి వెంకటేశ్వర్లు, గట్టు వెంకటేశ్వర్లు, వేముల సుధాకర్, పాము రవీందర్, పాము వెంకటనారాయణ, విజయకుమార్, శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, గుండా రమణయ్య, వేముల వెంకన్న, సంపత్ కుమార్ దంపతులతో సహా పలువురు భక్తులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar